



సంగారెడ్డిలోని సరస్వతీమాత ఆలయంలో విశేష అలంకరణలో అమ్మవారు

నులి పేద్దాం



- నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు
- 19 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరి
- సంగారెడ్డి జిల్లాలో లక్ష్యం 4,05,207
- 20న జాతీయ నులిపురుగుల నివారణ దినం

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 14 : పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఆరోగ్య సమాజ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం యేటా నులిపురుగుల(నట్టల) నిర్మూలన దినోత్సవాన్ని(ఎన్‌డీడీ-నేషనల్ డివార్మింగ్ డే) నిర్వహిస్తున్నది. 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నది. ఆ రోజు ఏదేనీ కారణం చేత మాత్రలు వేయించని పిల్లలకు 27న మరోసారి అవకాశం కల్పించనున్నది.

19 ఏళ్ల వయసు వారు 4,05,207 మంది

జిల్లావ్యాప్తంగా 1 నుంచి 19 ఏళ్లలోపు ఉన్న 4,05,207 మందికి నులిపురుగుల నివారణ మాత్రలను వేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ లక్ష్యంగా పెట్టుకున్నది. పిల్లల్లో సాధారణంగా మూడు రకాల నులిపురుగులు కనబడే అవకాశం ఉంది. ఏలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు ఉంటాయి. వీటిని నిర్మూలించేందుకుగాను అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాల్సి ఉంటుంది. మాత్ర 400 ఎంజీ పరిమాణంలో ఉంటుంది. ఒకటి నుంచి రెండేళ్ల పిల్లలకు సగం మాత్ర, 2 నుంచి 3 ఏళ్ల పిల్లలకు ఒక మాత్ర పొడిచేసి నీళ్లతో తాగిస్తారు. 3 నుంచి 19 ఏళ్ల వయసున్న పిల్లలందరికీ ఒక మాత్రను నమిలి మింగించనున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేస్తారు. జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆరోగ్య శాఖ ఆశాలు ఈ మాత్రలను పంపిణీ చేయనున్నారు.

అపరిశుభ్రతతో నులిపురుగులు

అపరిశుభ్రతతో నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయి. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయి. చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. పెరిగిన గోర్లలో మట్టిచేరి అనారోగ్యానికి కారణమవుతారు. అలాగే శుద్ధ జలం తాగాలి. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయడం వల్ల నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలి. ఆహార పదార్థాలపై ఎప్పుడు మూతలు కప్పి ఉంచాలి.

నులిపురుగులతో అనర్థాలు

నులిపురుగులనేవి పేగుల నుంచి ఆహారాన్ని గ్రహించి అభివృద్ధి చెందే పరాన్నజీవులు. వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ పోషకాల గ్రాహ్యతను మెరుగుపర్చే ప్రయోజనాలను పుష్కలంగా కలుగజేస్తుంది.



పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి వేయించాలి



జిల్లాలోని 1 నుంచి 19 ఏళ్ల పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలైన అల్బెండజోల్‌ను తప్పనిసరిగా వేసుకోవాలి. ఇప్పటికే జిల్లాకు అవసరమైన మాత్రలను సిద్ధం చేశాం. మాత్రల వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. మాత్రలు వేసుకోవడం ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల పెరుగుతుంది. రక్తహీనతను నియంత్రిస్తుంది. పోషకాహార ఉపయోగాలను మెరుగుపరుస్తుంది. ఏకాగ్రత, నేర్చుకోగల సామర్థ్యం పెరుగుతుంది. మాత్రల పంపిణీకి అన్ని చర్యలు చేపట్టాం. మాత్రలు వేయించడానికి తల్లిదండ్రులు సమీపంలోని అంగన్‌వాడీ, పాఠశాల, ఆరోగ్య కేంద్రం సిబ్బందిని సంప్రదించాలి. 20న నిర్వహించే కార్యక్రమాన్ని ఆయా శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తాం.

- డాక్టర్ శశాంక్‌దేశ్‌పాండే, సంగారెడ్డి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి,

సరస్వతీ నమస్తుభ్యం

- ఘనంగా వసంత పంచమి

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 14 : వసంత పంచమిని పురస్కరించుకుని బుధవారం సంగారెడ్డి పట్టణంలోని సరస్వతీమాత ఆలయంలో అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అక్షరశ్రీకారాలను చేయించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి పరిసర ప్రాంతాలకు చెందిన చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సామూహిక అక్షరశ్రీకారం నిర్వహిస్తున్న అర్చకులు


సబ్‌స్టేషన్ ఆపరేటర్ హత్య



నరేష్(ఫైల్)

కొడిపల్లి/కొల్చారం, ఫిబ్రవరి 14: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్‌ను గుర్తుతెలియని దుండగులు హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి మంగళవారం అర్ధరాత్రి జరిగింది. కొల్చారం ఎస్‌ఐ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలంలోని ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన కొనింటి సుదర్శన్‌కు ముగ్గురు కుమార్తెలు. పెద్దకూతురు విజయలక్ష్మికి జగిత్యాల జిల్లా ముత్యంపేటకు చెందిన నరేష్(35)తో పదేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లయిన నాటి నుంచే నరేష్ అత్తవారింటికి ఇల్లరికం వచ్చి ఉప్పులింగాపూర్‌లో జీవనం సాగిస్తున్నారు. కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. యథావిధిగా మంగళవారం సబ్‌స్టేషన్‌కు వెళ్లాడు. విధులు నిర్వహిస్తున్న క్రమంలో అర్ధరాత్రి తర్వాత గుర్తుతెలియని దుండగులు కత్తితో తలపై నరికి హత్య చేశారు. నరేష్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నరేష్ భార్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్‌ఐ గౌస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో..



వెంకటేశ్(ఫైల్)

శివ్వంపేట, ఫిబ్రవరి 14 : భార్యతో సన్నితంగా ఉంటూ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో వరుసకు అన్న అయ్యే వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరికపల్లిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉసిరికపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్(30) వరుసకు తమ్ముడు అయిన నర్సింహులు భార్యతో సన్నితంగా ఉంటూ తరచూ ఇంటికి వచ్చేవాడు. వెంకటేశ్ తన భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడన్న అనుమానంతో నర్సింహులు మంగళవారం రాత్రి వెంకటేశ్ ఇంటి వద్ద గొడవపడ్డాడు. నర్సింహులు తనతో తెచ్చుకున్న కత్తితో విచక్షణరహితంగా పొడవడంతో వెంకటేశ్ అక్కడిక్కడే మృతిచెందాడు. బుధవారం ఉదయం తూప్రాన్ సీఐ కృష్ణ, ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడి తండ్రి నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బుజ్జగింపులు

- సంగారెడ్డి బల్దియాలో మారుతున్న సమీకరణలు
- అవిశ్వాసంపై నోటీసుపై సంతకాలు చేసిన వారితో మంత్రాంగం
- సమావేశానికి గైర్హాజరయ్యేలా స్కెచ్

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 14 : సంగారెడ్డి మున్సిపల్ బీఆర్‌ఎస్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మీరవిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం కొత్త మలుపు తీసుకున్నట్లు తెలుస్తోంది. చైర్‌పర్సన్‌పై అదే పార్టీకి చెందిన మెజారిటీ కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు అవిశ్వాస నోటీసును నాలుగు రోజుల క్రితం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు అందజేసిన విషయం తెలిసిందే. అవిశ్వాసం నోటీసుపై సంతకాలు చేసిన పలువురు కౌన్సిలర్లను చైర్‌పర్సన్ వర్గీయులు బుజ్జగిస్తున్నారు. నేపథ్యంలో బల్దియాలో సమీకరణలు మారుతున్నాయి.

వెనక్కి తగ్గిన ఏడుగురు కౌన్సిలర్లు

సంగారెడ్డి బల్దియాలో మొత్తం 38 మంది కౌన్సిలర్లు ఉండగా బీఆర్‌ఎస్ నుంచి 18 మంది, కాంగ్రెస్ 12 మంది, బీజేపీ నుంచి ముగ్గురు, ఎంఐఎం ఇద్దరు, ఇండిపెండెంట్లు ముగ్గురు కౌన్సిలర్లు ఉన్నారు. ముగ్గురు ఇండిపెండెంట్లు బీఆర్‌ఎస్‌లో చేరగా, బీఆర్‌ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీకి చెందిన చింతలపల్లి వార్డు కౌన్సిలర్ మృతిచెందారు. మిగిలిన 37 మందిలో ప్రస్తుతం పార్టీలపరంగా పరిశీలిస్తే బీఆర్‌ఎస్‌కు 18, కాంగ్రెస్‌కు 14, బీజేపీకి 3, ఎంఐఎంకు ఇద్దరు కౌన్సిలర్లు ఉన్నారు. కాగా, నాలుగు రోజుల క్రితం అవిశ్వాసం నోటీసుపై సంతకాలు చేసిన 24 మందిలో చైర్ పర్సన్ వర్గీయుల బుజ్జగింపులతో ఏడుగురు కౌన్సిలర్లు వెనక్కి తగ్గినట్లు తెలిసింది. 26 మంది మద్దతు ఉంటేనే చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గే అవకాశం ఉంటుంది. ఈ మేరకు 24 మందిలో ఏడుగురు వెనక్కి తగ్గడంతో 17 మంది మాత్రమే చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా నిలిచే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఏడుగురు సమావేశానికి గైర్హాజరయ్యేలా ఎత్తుగడలు వేస్తున్నారు.



ఎవరి ప్రయత్నాల్లో వారు

ఇటు చైరపర్సన్ వర్గం అవిశ్వాసం వీగిపోయేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తుంటే మరోవర్గం నెగ్గేందుకు ఎత్తులు వేస్తున్నది. బీఆర్‌ఎస్‌లో చీలికవస్తే తమకు కలిసొస్తుందని ఇంకోవైపు కాంగ్రెస్ కౌన్సిలర్లు వేచిచూస్తున్నారు. వైస్ చైర్‌పర్సన్ శంకరి లతావిజయేందర్‌రెడ్డితో పాటు చైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్న 27వ వార్డు కౌన్సిలర్ నక్క మంజులతనాగరాజుగౌడ్ అవిశ్వాసానికి కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతును కూడగట్టేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం. గతంలో చైర్‌పర్సన్ పదవిని ఆశించి భంగపడిన బోయిని విజయలక్ష్మీచంద్రశేఖర్‌ను చైర్‌పర్సన్‌గా చేయాలని లేనిపక్షంలో ప్రస్తుత చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మీరవితో పాటు వైస్ చైర్‌పర్సన్ శంకరి లతావిజయేందర్‌రెడ్డిపై అవిశ్వాసం పెడితేనే తాము మద్దతు ఇస్తామంటూ బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, అంజుమ్, శేక్‌సాబేర్‌తో పాటు కాంగ్రెస్‌కు చెందిన చాకలి స్వప్న ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారాలను కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు గమనిస్తున్నారు. బీఆర్‌ఎస్‌లో చీలికలు వస్తే తమ పార్టీ అభ్యర్థిని చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవాలని లోపాయికారిగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

కలెక్టరేట్ క్లీన్



సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండడంతో 'ఆంధ్రజ్యోతి'లో 13న 'నమ్మండి.. ఇది కలెక్టరేట్' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం కలెక్టరేట్‌లోని పార్కింగ్ ఆవరణ, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు.

- సంగారెడ్డి రూరల్(ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రాళ్లకుప్పలో పసికందు

- తనే పడేసినట్లు ఒప్పుకున్న తల్లి, కేసు నమోదు

పుల్కల్, ఫిబ్రవరి 14: అప్పుడే పుట్టిన పసికందును కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్నతల్లే రాళ్లకుప్పల్లో పడేసింది. ఈ హృదయవిదారక సంఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ముదిమాణిక్యం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముదిమాణిక్యం గ్రామానికి చెందిన ఓ ఒంటరి మహిళకు బుధవారం తెల్లవారుజామున నొప్పులు రావడంతో ఆమె తల్లే పురుడుపోసింది. కళ్లు కూడా తెరవని ఆ పసికందును గ్రామ పొలిమేరలోని శ్మశానవాటిక వద్ద గల రాళ్ల కుప్పలో పడేసింది. ఉదయం పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు గమనించి గ్రామస్థులకు సమాచారం అందించారు. దీంతో స్థానికులు.. గర్భం దాల్చిన వారి వివరాలను స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న వారెవరైనా ప్రసవించి పసికందును పడవేశారా అని ఆరా తీశారు. అయితే ఓ వివాహిత పేరును నమోదు చేసుకోలేదని గుర్తించి ఆమెను నిలదీశారు. దీంతో తానే మగ బిడ్డకు జన్మనిచ్చి రాళ్ల కుప్పలో పడేశానని ఒప్పుకుంది. అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు వివాహితపై కేసు నమోదు చేశారు. రాళ్ల కుప్పలో లభించిన పసిగుడ్డును తాను పెంచుకుంటానంటూ గ్రామానికి చెందిన ఓ మహిళ చెప్పగా స్థానికులు ఆమెను నిలువరించారు. పసికందును జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



శిశువును ఎత్తుకున్న మహిళ

ఆమెకు భరోసా



మెదక్ పట్టణంలోని భరోసా కేంద్రం నూతన భవనం

- మహిళలు, పిల్లల రక్షణపై కొత్త సర్కార్ ప్రత్యేక దృష్టి
- మెదక్‌లో రూ. 2 కోట్లతో భరోసా కేంద్రం
- అధునాతన సౌకర్యాలతో నిర్మాణం పూర్తి
- నేడు ప్రారంభించనున్న మంత్రి రాజనర్సింహ

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 14 : మెదక్ జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం ఇక నుంచి నూతన భవనంలో కార్యకలాపాలను నిర్వహించనున్నది. మహిళలకు, బాధితులకు అండగా భరోసా కేంద్రాన్ని 2017 సంవత్సరంలో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ప్రారంభించారు. మహిళ ఎస్‌ఐ, సిబ్బందిని నియమించారు. బాధిత మహిళలకు కౌన్సెలింగ్, న్యాయ సహాయం, అవసరమైన వైద్య సౌకర్యాలు కల్పిస్తోంది. కొన్నాళ్ల పాటు కొనసాగిన సెంటర్ ఆ తర్వాత మూతపడింది. కొన్ని నెలల కిందట తిరిగి జిల్లా కేంద్రంలోని జంబికుంటలోని అద్దె భవనంలో ప్రారంభించారు.

రూ.2 కోట్లతో నూతన భవనం

అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రంలో మహిళలకు రక్షణ, రాత్రి నిద్రించేందుకు సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు. దాంతో నూతన భవనం నిర్మించాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గతేడాది అక్టోబర్‌లో రూ.73.15 లక్షలతో నూతనంగా నిర్మించిన సఖీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దాని పక్కన కొద్ది దూరంలో భరోసా కేంద్ర నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. రూ.2 కోట్లతో అధునాతన సౌకర్యాలతో నిర్మాణాన్ని పూర్తి చేశారు. నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ భవనాన్ని ప్రారంభించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఏర్పాట్లు చేసింది.

భరోసా కేంద్రంలో అందించే సేవలు

టీజింగ్‌కు గురైన మహిళలు, అమ్మాయిలు, పిల్లలు, లైంగిక వేధింపులు, అత్తింటి వారి ఆగడాలు, గృహహింస బారిన పడిన వారు కొన్ని సందర్భాల్లో పోలీసు స్టేషన్‌కు వెళ్లడం ఇబ్బందికరంగా ఉంటుంది. ఇలాంటి వారు ఫోన్‌లో సంప్రదించినా అవసరమైన అన్ని రకాల సహాయం భరోసా కేంద్రం అందిస్తుంది.

A VI ANAND FANTASY
From the Director of

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15


SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

అవకతవకల్లో మా ప్రమేయం లేదు

● పునరుద్ధరణ కమిటీసభ్యులకు తెలిపిన మల్లన్న ఆలయ సిబ్బంది

చేర్యాల, ఫిబ్రవరి 14: కొమురవెల్లి మల్లన్న ఆలయ వసతి గదుల కేటాయింపు డబ్బుల అవకతవకల్లో తమ ప్రమేయమేమీలేదని పారిశుధ్య సిబ్బంది బుధవారం పునరుద్ధరణ కమిటీ సభ్యులకు వెల్లడించారు. పలువురు భక్తులు చెల్లించిన డిపాజిట్ డబ్బులతో పాటు ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించిన రశీదు ఇవ్వని విషయాన్ని ఇటీవల పునరుద్ధరణ కమిటీ సభ్యుల తనిఖీలో గుర్తించి ఇరువురు సిబ్బందికి విధులు మార్చారు. ఈ విషయమై బుధవారం కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, సభ్యుడు లింగంపల్లి శ్రీనివాస్ ఎదుట సిబ్బంది అసలు విషయాన్ని వెల్లడించారు. గదుల కేటాయింపుతో పాటు డిపాజిట్ సర్దుబాటు అంశాలకు సంబంధించి వసూలు చేసిన డబ్బులను ఇన్‌చార్జిలకు మాత్రమే అప్పగిస్తామని చెప్పారు. అధికారుల సూచన మేరకు వీఐపీలను దర్శనానికి తీసుకు వెళ్లిన సమయంలో ఇచ్చే డబ్బును మాత్రమే తాము తీసుకుంటామన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,6.20,9.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.40,7.35,10.40
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.30,4.15,7.25,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.35,4.40,7.45,10.40
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.25,4.40,7.45,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00,7.35	ఏషియన్ రాధిక - కాప్రా 10.20,7.45,10.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20,7.05,10.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.35,7.45,10.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.15,7.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.20,4.40,7.35,10.50
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 7.05,10.25	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.40
PVR గలేరియా - పంజాగుట్ట 12.50,7.00,10.50	సినిమాస్ - బాలానగర్ 2.00,6.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 6.40,10.00	సినిమాస్ - చందానగర్ 2.00,6.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 3.25,7.40,10.35	లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.50,7.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.10,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.50,7.30
PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 1.00,7.00	
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20,7.30	

GLOBAL CINEMAS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm

BHAVANI FILMS 9848028739

వాలెంటైన్స్ డే స్పెషల్
నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30

సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00,1.00,2.30,6.30,9.30	సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 8.00,2.15,6.00	రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 8.00,11.45,2.45,6.45	మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 7.30,11.15,2.30
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.00,11.20,2.30	BRహైటెక్ 70 - మాదాపూర్ 8.00am
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 9.30pm	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00am	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 8.00am
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	విజేత 70ఎంఎం - బోరబండ 8.00am
	భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటెదాన్ 2.15pm	సాయిరంగ 70 - మియాపూర్ 7.30am

SRIMATHA CREATIONS RELEASE 9396820630

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్

SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

BLASTING BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,6.00,9.00	
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,9.00,11.00,12.00,2.00,5.00,5.20,8.00,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 9.30,12.00,12.50,4.10,6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,12.45,3.55,7.05,10.15	నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,3.40,4.20,7.40,11.00	అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.50,12.05,1.00,2.50,4.20,7.00,7.40,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.45,1.05,4.25,7.45,11.05	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.15,4.30,7.45,11.00
		రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00

GLOBAL CINEMAS LLP

RS PRAVEEN KUMAR BIOPIC
రేపే బ్రహ్మాండమైన విడుదల



మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

PVR గలేరియా - పంజాగుట్ట 7.20pm (ప్రీమియర్ షో)
శుక్రవారం నుండి: 10.10am

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35am	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am	నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.30am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

PRAVEEN IPS MOVIE TEAM 9989522999




సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 2.45,6.15 | తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.15,9.15

SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 2.30,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.05	నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.35,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.15,4.30,7.45,11.00	సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.30,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,7.45,11.00	అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.30,7.25,10.40	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.05,7.50
ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,4.20,7.35,11.00	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,8.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.00,7.00,10.00
గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,7.35,10.50	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.25,1.25,7.40,10.25	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.15,7.20,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,7.40,10.55	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.25,4.35,7.35,10.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,10.30
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,12.45,7.20,10.35	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.25,4.25,7.25,10.30	స్పైక్ మాల్ - సన్నతినగర్ 11.00,5.00,10.30
పివిఆర్ - ముసారాంబాగ్ 1.10,7.35,10.40	ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.40,7.35,10.50	టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40,10.40
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 10.00,7.40,10.55	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.55,4.30,7.40,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,1.40,10.30
అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,7.35,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 4.40,7.40,10.35	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
ఎస్2 నోవా - మల్లాపూర్ 10.00,4.20,7.35,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.20,4.40,10.30	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45,6.15,9.45
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.10,7.45,11.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.45,7.45,10.45	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.40
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,7.35,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,7.15,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.00,7.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.15,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,7.20,10.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,1.25,4.30,7.40,10.35

పంపకాలకు వేళాయే!

- ఢిల్లీలోని ఉమ్మడి ఆస్తుల విభజనకు ముందడుగు
- 19.781 ఎకరాలలో.. ఏపీకి 11.356, తెలంగాణకు 8.245 ఎకరాలు
- తెలంగాణ ప్రతిపాదనకు ఏపీ ఓకే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న ఆస్తుల విభజనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉమ్మడి(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)భవన్ విభజనకు మార్గం సుగమమైంది. మొత్తం 19.781 ఎకరాలలో ఉన్న ఉమ్మడి భవన్ ఆస్తులలో ఏపీకి 11,356 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఏపీ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ స్పందనను కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చొరవతో గత నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్ అధికారులతో కేంద్ర హోంశాఖ కీలక సమావేశం నిర్వహించింది. అనంతరం ఉమ్మడి ఆస్తుల విభజనపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఏపీ భవన్ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.315 ఎకరాలు, శబరి బ్లాక్‌తో పాటు అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణకు గురైన ప్రాంతం) ఉన్న 0.512 ఎకరాలు, నర్సింగ్ హాస్టల్ 3.359 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో 2.396 ఎకరాలు ఏపీకి ఇచ్చేలా ప్రతిపాదన చేశారు. అదే విధంగా శబరి బ్లాక్ కింద ఉన్న 3 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో ఉన్న 5.245 ఎకరాలు తమకు కేటాయించేలా తెలంగాణ ప్రతిపాదన చేసింది. అయితే తమకు ప్రతిపాదించిన అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణలు) ఉన్న ప్రాంతం(0.512 ఎకరాలు) విలువ దాదాపు రూ.250 కోట్లు అని, ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోలేకపోతే అందుకు సరిసమానమైన భూమిని శబరి బ్లాక్ లేదా పటౌడీ హౌస్‌లోని భూమి నుంచి కేటాయించాలని ఏపీ షరతు విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరుతూ కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది.

58:42 నిష్పత్తిలో పంపకాలు..

ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్‌కు భూములు, భవనాలు సహా దాదాపు రూ.9,913.505 కోట్ల(దాదాపు పది వేల కోట్లు) విలువైన ఆస్తులు ఉన్నాయి. గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్ అనే విభాగాల కింద ఉమ్మడి భవన్ ఆస్తులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి బయట ఉన్న ఆస్తులను రెండు తెలుగు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచారు. కాగా, భవన్ పంపకాలలో ఏపీకి 58.32శాతం, తెలంగాణకు 41.68 శాతం ఆస్తులు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పటౌడీ హౌస్‌లోని 5.245 ఎకరాల్లో నూతన తెలంగాణభవన్ నిర్మించేందుకు సిద్ధమవుతోంది.



తమ సోదరుడి పాడె మోస్తున్న మల్లు భట్టి విక్రమార్క, రవి

సోదరుడికి కన్నీటి వీడ్కోలు పలికిన భట్టి

- పాడె మోసి నివాళులు

వైరా, ఫిబ్రవరి 14: అనారోగ్యంతో మృతిచెందిన విశ్రాంత ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. డాక్టర్ వెంకటేశ్వర్లు సోదరులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఆయన పాడె మోసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు ముందు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రతో ఆయన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురానికి తీసుకువచ్చారు. గంటసేపు గ్రామస్థుల సందర్శనార్థం అక్కడ ఉంచారు. ఆ తర్వాత ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రంలో భారీగా అధికారుల బదిలీలు

- మునిసిపల్ కమిషనర్లు, వ్యవసాయశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు 95 మంది డీఎస్పీలకు స్థానచలనాలు
- జీహెచ్ఎంసీలో కమిషనర్ల బదిలీలు చర్చనీయాంశం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ మేరకు సంబంధిత శాఖలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న 114 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర మునిసిపల్‌శాఖ ఉత్తర్వులిచ్చింది. మంగళవారం 40 మంది కమిషనర్లను బదిలీ చేయగా బుధవారం మరో 74 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రధానంగా జీహెచ్ఎంసీ పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న మునిసిపల్ కమిషనర్ల బదిలీ చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏళ్లుగా జీహెచ్ఎంసీ పరిధిలో తిష్ఠవేసిన పలువురు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు స్థానచలనం కల్పించారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖలో పనిచేస్తున్న తొమ్మిది మంది అసిస్టెంట్ డైరెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్ డీఏవోగా అభిమన్యు, భద్రాద్రి కొత్తగూడెం డీఏవోగా బి.బాబూరావు, సూర్యాపేట డీఏవోగా శ్రీధర్‌రెడ్డిని నియమించారు. పలు డివిజన్లకు ఏడీఏలను కూడా మార్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సివిల్, తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం 110 మంది డీఎస్పీలు బదిలీ కాగా రెండో జాబితాలో మరో 95 మందిని బదిలీ చేశారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సార్వత్రిక సమ్మె

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న నిర్వహించనున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు, రైతుసంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చాయని పేర్కొన్నాయి. ఈ మేరకు వామపక్ష పార్టీల తరఫున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐఎంఎల్(ప్రజాపంథా) పోటు రంగారావు, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) చలపతిరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

'కాళేశ్వరం' బాధ్యులను ఎందుకు అరెస్టు చెయ్యలే?

- ఎంపీ బండి సంజయ్

సిరిసిల్ల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంతేకాక, ఎన్నికల టికెట్ కోసం కన్నకొడుకు పేరునే మార్చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. కేటీఆర్ అసలు పేరు కల్వకుంట్ల అజయ్‌రావు అని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో బండి సంజయ్ బుధవారం ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తనకు టికెట్ ఇవ్వడం లేదని తెలుసుకున్న కేసీఆర్.. అజయ్‌రావును తీసుకెళ్లి మీ పేరే పెట్టుకున్నానని ఆయనకు చెప్పి టికెట్ తెచ్చుకున్న మోసగాడు కేసీఆర్ అని విమర్శించారు. అబద్ధాలు, మోసాల్లో కేటీఆర్ అయ్యను మించిపోయాడని ఎద్దేవా చేశారు. అయ్య(కేసీఆర్) ఏక్ నంబర్ అయితే కొడుకు(కేటీఆర్) దస్ నంబరని అన్నారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 1,408 కోట్లు నిధులు ఇచ్చిందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి ఓటు వేసినట్లేనని తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడితే కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వడం న్యాయమా? అని అడిగారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, ఎన్నికల కోడ్ నెపంతో ఆ పార్టీ నేతలు తప్పించుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో 2 లక్షల మందికి 'ముఫ్త్ బిజిలీ'!

(మొదటి పేజీ తరువాయి)

తొలిదశలో భాగంగా 34,59,585 మందికి ఉచితంగా విద్యుత్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రధాని మోదీ ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజన రాష్ట్రంలో సంపూర్ణంగా అమలయితే దాదాపు 2 లక్షల మందికి లబ్ధి చేకూరవచ్చని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వంపై గృహజ్యోతి భారం స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, ప్రతీ నెల 150 యూనిట్ల దాకా విద్యుత్ వినియోగించేవారికి 1-2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం ఉంది. దీనికి రూ.1.10 లక్షలు వ్యయం కానుండగా... రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన రూ.50 వేలు సొంతంగా పెట్టుకోవాలి. 150 యూనిట్ల విద్యుత్ వాడకానికి నెలకు రూ.700 దాకా బిల్లు వచ్చే అవకాశం ఉండగా... సోలార్ యూనిట్‌తో రూ.625 మేర ఆదా అవుతుందని, బిల్లు కేవలం రూ.75 మాత్రమే చెల్లించే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. కేంద్ర పథకం కింద రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పు మీద) సోలార్ యూనిట్లు పెట్టుకుంటే... వేసవిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విద్యుత్‌ను సొంతంగా వాడుకోవచ్చు లేదా డిస్కమ్‌లకు విక్రయించుకోవచ్చు. చీకటిపడ్డాక సౌరవిద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది కాబట్టి ఆ సమయంలో బ్యాటరీలో నిల్వ చేసిన కరెంట్‌ను లేదా డిస్కమ్‌లు సరఫరా చేసే కరెంట్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. కాగా, వినియోగదారుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ధరను కేంద్రం ఖరారు చేయనుంది.

యూనిట్ల వినియోగం	సోలార్ ప్లాంట్	వ్యయం	కేంద్రం సబ్సిడీ	వినియోగదారుడు భరించాల్సింది
0-100	1 కిలోవాట్	రూ.60 వేలు	రూ.30 వేలు	రూ.30 వేలు
150	2 కిలోవాట్లు	రూ.1.10 లక్షలు	రూ.60 వేలు	రూ.50 వేలు
300	3 కిలోవాట్	రూ.1.65 లక్షలు	రూ.78 వేలు	రూ. 87 వేలు

ముఫ్త్ బిజ్లీ యోజన

ముఫ్త్ బిజ్లీ యోజనలో ఒక కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు లేదా అంతకన్నా ఎక్కువ కిలోవాట్ సోలార్ ప్లాంట్లకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుంది.

భారీగా పెరిగిన సబ్సిడీ

సోలార్ రూఫ్‌టాప్ పథకం ప్రారంభించిన కొత్తలో కేంద్రం 3 కిలోవాట్లదాకా 40 శాతం సబ్సిడీ ఇస్తుండేది. అయితే, క్రమేణా దీనిని తగ్గించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ప్రతి కిలోవాట్‌కు రూ.18 వేల చొప్పున 3 కిలోవాట్లకు రూ.54 వేలు సబ్సిడీ ఇస్తున్నారు. 3 కిలోవాట్ల నుంచి 10 కిలోవాట్ల దాకా కిలోవాట్‌కు రూ.9 వేల చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. ఇక అపార్టుమెంట్లు వంటి గ్రూప్ హౌసింగ్‌కు కిలోవాట్‌కు రూ.9 వేల దాకా సబ్సిడీ లభిస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజనలో సబ్సిడీని భారీగా పెంచారు. ఈ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం http://pmsuryaghar.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత ఇంటి పైకప్పు మీద సోలార్ యూనిట్ పెట్టుకోవచ్చు. దక్షిణ డిస్కమ్ (ఎస్పీడీసీఎల్-హైదరాబాద్) పరిధిలో 80 మంది, ఉత్తర డిస్కమ్ (ఎన్పీడీసీఎల్-వరంగల్) పరిధిలో 82 మంది సోలార్‌ప్లాంట్ విక్రేతలు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరిన 36 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కొత్తగూడెం టౌన్/వైరా/సూర్యాపేట, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. కొత్తగూడెం, సూర్యాపేట మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందిన ఓ కౌన్సిలర్‌తో పాటు పలువురు మహిళా కౌన్సిలర్ల భర్తలు, బంధువులు సుమారు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరంతా బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఏఐసీసీ పరిశీలకుడు రోహిత్‌చౌదరి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 19న కొత్తగూడెం చైర్‌పర్సన్ సీతాలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నో హై డ్రామాల మధ్య సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని బీఆర్ఎస్ నిలబెట్టుకున్నప్పటికీ బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం చేజారిపోతున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని ఆశించిన 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను, ఆమె భర్త దిలీప్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ

సిద్దిపేట క్రైం, ఫిబ్రవరి 14: మూఢ నమ్మకాలు, బాణామతి, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సిద్దిపేట సీపీ డాక్టర్ బి.అనురాధ పోలీస్ కళాబృందం సభ్యులకు, తెలంగాణ సాంస్కృతి సారథి సభ్యులకు సూచించారు. బుధవారం ఆమె పోలీస్ కళాబృందం, సిద్దిపేట జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులతో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాల గురించి సమీక్ష నిర్వహించి మాట్లాడారు. గృహహింస, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలు, వివిధ కారణాలతో చేసుకున్న ఆత్మహత్యలు, సామాజిక రుగ్మతల గురించి బృందం సభ్యులు సమష్టిగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రవి, తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్స్ కళాంజలి రాజేష్, వెంకటాపురం రవి, పిల్లిట్ల శ్యాంసుందర్, ఎనగందుల భాస్కర్, రాజు, రవీందర్‌రెడ్డి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఏసీపీగా బాలాజీ బాధ్యతల స్వీకరణ

గజ్వేల్, ఫిబ్రవరి 14: గజ్వేల్ ఏసీపీగా ఏ.బాలాజీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏసీపీగా బాధ్యతలు నిర్వహించిన రమేశ్ బదిలీపై వచ్చిన బాలాజీకి బాధ్యతలను అప్పగించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలాజీ సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్మూలించేందుకు కృషిచేయాలని ఏసీపీకి సూచించారు. పీడీఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెట్టాలని, అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలాజీ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

తూప్రాన్ డీఎస్పీగా సోమ వెంకట్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

తూప్రాన్, ఫిబ్రవరి 14: తూప్రాన్ పోలీసు సబ్ డివిజన్ డీఎస్పీగా సోమ వెంకట్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తూప్రాన్ డీఎస్పీ వి.యాదగిరిరెడ్డిని డీజీపీ కార్యాలయానికి బదిలీ చేశారు. రాచకొండ సైబర్ క్రైమ్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న సోమ వెంకట్‌రెడ్డిని తూప్రాన్ డీఎస్పీగా నియమించారు. తూప్రాన్ డీఎస్పీగా నియామకమైన సోమ వెంకట్‌రెడ్డి బుధవారం తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు.

ఆలిండియా జేఈఈ మెయిన్స్‌లో 'శ్రీ అక్షయ' ప్రతిభ



వివేక్, కమ్మరి వంశీకృష్ణ, నిమ్మి జేమ్స్, సాయినాథ్

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 14: ఆలిండియా జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని శ్రీ అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వివేక్ 97.76 శాతం స్కోరు సాధించి ఉత్తమ స్థానం సాధించారు. అదేవిధంగా కమ్మరి వంశీకృష్ణ 95.43, నిమ్మి జేమ్స్ 92.76, సాయినాథ్ 92.20 స్కోరు సాధించి ప్రతిభ కనబర్చారు. దీంతో విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, ప్రిన్సిపాల్ శ్రీశైలం, డైరెక్టర్లు భానుచందర్‌రెడ్డి, రాజుగౌడ్, సుధాకర్‌జోషి అధ్యాపక బృందం అభినందించారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలి: కలెక్టర్



కలెక్టర్ రాజర్షిషాను కలిసిన బదిలీపై వచ్చిన జిల్లా అధికారులు

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 14: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని మెదక్ కలెక్టర్ రాజర్షిషా సూచించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో అగ్రిటెక్ సౌత్-2024 పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రేపటి నుంచి ఈనెల 18 వరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో అగ్రిటెక్ సౌత్-2024 సదస్సు నిర్వహిస్తున్నారన్నారు. మూడురోజుల పాటు వ్యవసాయ ఉత్పత్తులు వాటి పెంపకం, పునరుత్పత్తి వ్యవసాయం, పశుసంరక్షణ, చేపలు, కోళ్ల పెంపకం, ఆయిల్‌పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పోషక భద్రత, ఉద్యాన పంటలు, సమీకృత వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పాదన సంస్థలు, అగ్రిస్టార్టప్‌ల గురించి చర్చలు జరుగుతాయన్నారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసి వారి ప్రయోజనాలు వివరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లాకు కొత్తగా వచ్చిన అధికారులు జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాస్‌రావు, డీపీవో యాదయ్య బుధవారం కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారులకు కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన న్యాయాధికారి ప్రభాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన న్యాయాధికారి ప్రభాకర్‌రావు

సంగారెడ్డి క్రైం, ఫిబ్రవరి 14: వచ్చేనెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా ప్రధాన న్యాయాధికారి కె.ప్రభాకర్‌రావు తెలిపారు. జిల్లా కోర్టులోని ఆయన ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ మార్చి 9న జరుగుతున్నదన్నారు. సంగారెడ్డి, జోగిపేట, నారాయణఖేడ్ కోర్టులలో జరిగే ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అనువైన కేసులు, క్రిమినల్ కాంపౌండేబుల్, సివిల్, ట్రాఫిక్, ట్రాన్స్‌కో తదితర కేసులన్నీ పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌ల ద్వారా ఇరువర్గాల వారికి సమ న్యాయం, సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయాధికారి జి.సుదర్శన్, న్యాయాధికారులు సునీతా రవీందర్‌రెడ్డి, కృష్ణార్జున, లావణ్య, పి.లక్ష్మణ్‌చారి, తేజశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్.. బీఆర్ఎస్ తోడుదొంగలు

మూసాయిపేట ఫిబ్రవరి 14: కాంగ్రెస్.. బీజేపీ మధ్య మేడిగడ్డ, కాళేశ్వరం కయ్యాలు.. ఇరు పార్టీల సభలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకేనని, రెండుపార్టీలూ తోడుదొంగలనీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపించారు. బీజేపీ లోక్‌సభ ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం మూసాపేట మండలంలో ప్రారంభించి మాట్లాడారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో తత్తరపాటులో, అయోమయంలో పాలన సాగిస్తోందన్నారు. ఇప్పటివరకు చాలా మంది రైతులకు రైతుబంధు అందలేదన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌ల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం సాధించి మరోమారు కేంద్రంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. బీజేపీ నాయకులు బస్వరాజ్ లక్ష్మీనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, మహేష్, సంగమేశ్వర్, సంతోష్, పాపన్నగారి వేణు, పాండు, ప్రణతి పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయం ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న నేతలు

పనిచేసే కంపెనీకే టోకరా!

- రూ.40 లక్షలతో ఉడాయించిన మేనేజర్

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): తాను పనిచేస్తున్న ఓ ఫైనాన్స్ కంపెనీకి రూ..40 లక్షలు కన్నం వేసి బ్యాంక్ మేనేజర్ పరారైన ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా కొండపాక మండల సిరిసింగసెల్ల ప్రాంతానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ బోయిన్‌పల్లి ఆర్యసమాజ్ సమీపంలో ఉన్న స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్‌లో క్లస్టర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ బ్యాంకులో డ్వాక్రా రుణాలు మహిళలకు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తుంటారు. కొంతకాలంగా రుణాలు ఇస్తూ వాటిని మహిళల వద్ద నుంచి సక్రమంగానే వసూలు చేస్తున్నాడు. వారు నెలనెలా చెల్లిస్తున్న వడ్డీ, అసలు బ్యాంకుల జమకావడం లేదు. దీనికి తోడు దీనికి సంబంధించి రూ.10 లక్షలు బ్యాంకులో నుంచి తీసుకుని వెళ్లిపోయాడు. మూడురోజులుగా బ్యాంకుకు రాలేదు. దీంతోపాటు అతడి ఫోన్ పనిచేయకపోవడంతో అనుమానం వచ్చి పై అధికారులు బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చీటింగ్ కేసు కింద నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి



శివకుమార్(ఫైల్)

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 14: గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతిచెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామంలో బుధవారం చోటు చేసుకున్నది. వివరాలకు వెళ్తే.. గ్రామానికి చెందిన బందెల శివకుమార్(39) ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి ఫైనాన్స్‌లో ఆటో తీసుకొని, ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల ఆటోల్లో ప్రయాణించే వారు తగ్గడంతో.. గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. ఆటో ఫైనాన్స్ కిస్తీలు కట్టలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో కొన్నిరోజులుగా దిగులుగా ఉన్నాడు. మనోవేదనకు గురైన శివకుమార్ బుధవారం గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య పూర్ణమ్మ, కుమారుడు అక్షిత్, కూతురు దీక్షిత ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అగ్ని ప్రమాద ఘటనలో కార్మికుడి మృతి

- 20 గంటల తర్వాత గుర్తింపు
- రియాక్టర్ల మధ్య దొరికిన మృతదేహం

పటాన్‌చెరు రూరల్, ఫిబ్రవరి 14: పాశమైలారంలోని సీఎంహెచ్ పరిశ్రమలో మంగళవారం జరిగిన పేలుడు, అగ్ని ప్రమాదం ఘటనలో ఓ కార్మికుడు మృతి చెందాడు. కార్మికులంతా భద్రంగా ఉన్నారని యాజమాన్యం చెప్పగా.. ఆంధ్రజ్యోతి మాత్రం ఓ కార్మికుడు గల్లంతైన విషయాన్ని ప్రస్తావించింది. సీఎంహెచ్ పరిశ్రమలో జరిగిన పేలుడు, అగ్ని ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇదే ప్రమాదంలో ఉత్తర ప్రదేశ్ చెందిన శ్యాంబాబు (22) మృతి చెందాడు. శ్యాంబాబు మృతదేహాన్ని కనుక్కోవడానికి యాజమాన్యానికి, అధికారులకు 20 గంటల సమయం పట్టింది. రియాక్టర్ల వద్ద గోడ శిథిలాల మధ్య శ్యాంబాబు మృతదేహాన్ని బుధవారం సాయంత్రం గుర్తించారు. కార్మికుడు గల్లంతు అయినట్లు గుర్తించిన తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు పరిశ్రమ వద్దకు చేరుకుని తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో శ్యాంబాబు విషయం వెలుగు చూసింది. కాగా, శ్యాంబాబు మృతి చెందాడని తెలిసినా.. యాజమాన్యం మృతదేహాన్ని దాచినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు, యజమాన్యం అప్రమత్తమై శ్యాంబాబును గుర్తించి ఉంటే బతికేవాడన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. ఇంత తీవ్రమైన పేలుడు ఘటనలో పరిశ్రమను సందర్శించి పూర్తి నివేదిక రూపొందించాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వ్యవహారంపై కూడా స్థానికులు, కార్మికులు తీవ్రంగా మండిపడుతున్నారు. బీడీఎల్ సీఐ రవీందర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహా బుధవారం పరామర్శించారు.

విద్యుదాఘాతంతో బేకరీ, జిరాక్స్ సెంటర్లు దగ్ధం



విద్యుదాఘాతంతో దగ్ధమైన బేకరీ షాప్, జిరాక్స్ సెంటర్

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 14: మండల కేంద్రమైన మంగళవారం నాగల్‌గిద్దలో అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో స్థానిక ఓ బేకరీ షాప్‌తో పాటు పక్కనే ఉన్న జిరాక్స్ సెంటర్లు దగ్ధమైందని బాధితులు నగేష్, ప్రేమ్‌సింగ్‌లు బుధవారం తెలిపారు. షాప్‌లో ఉన్న వివిధ రకాల మిషన్లతో పాటు ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమైందన్నారు. బేకరీలో జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల సుమారు పది లక్షలు, జిరాక్స్ సెంటర్‌లో రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా స్థానిక తహసీల్దార్ షబనబీ దగ్ధమైన షాపులను పరిశీలించి, పంచనామ నిర్వహించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

అమర జవాన్ల త్యాగాలు మరువలేనివి


బీదర్‌చౌరస్తా వద్ద అమర జవాన్ల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న శివస్వాములు, నాయకులు

జహీరాబాద్/తూప్రాన్/మనోహరాబాద్, ఫిబ్రవరి 14: పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు ఆత్మశాంతి చేకూరాలని బుధవారం జహీరాబాద్ పట్టణంలోని బీదర్‌చౌరస్తా వద్ద అమరజవాన్ల స్థూపం వద్ద నాయకులు, అభిమానులు నివాళులర్పించారు. తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు యువకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువకులు రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మనోహరాబాద్ మండలంలోని జేఎంజే పాఠశాల విద్యార్థులు మనోహరాబాద్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అమర జవాన్లకు నివాళులర్పించారు.

'ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి'

వెల్దుర్తి, ఫిబ్రవరి 14: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బస్వాపూర్ శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ 46వ వార్షికోత్సవం వైభవంగా జరుగుతున్నది. రెండోరోజైన బుధవారం రాజిరెడ్డి పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో శ్రీభ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి వారి కల్యాణోత్సవం, పల్లకీసేవ, బోనాలు, అఖండ భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


కందిలోని సరస్వతీ ఆలయంలో కుమారుడు, కుమార్తెలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అదనపు కలెక్టర్ దంపతులు


సంగారెడ్డి రూరల్: చిన్నారులకు సామూహిక విద్యాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు


నారాయణఖేడ్‌లో అమ్మవారిని సరస్వతీ అవతారంలో అలంకరించిన దృశ్యం

సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణ శిశు మందిరాలతోనే..

- సంగ్రాం మహరాజ్
- పలు మండలాల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 14: సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణ శిశుమందిరాలతోనే సాధ్యమని అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి, కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఆవరణలో నిర్వహించిన వసంత పంచమి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ సరస్వతీ శిశుమందిరాల్లో క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తారని తెలిపారు. సరస్వతీ శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం చేపట్టడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఇరక్‌పల్లి పీఠాధిపతి దేవిదాస్ మహరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు మోహన్ జ్యోషి ఆధ్వర్యంలో సరస్వతీ హోమం, 132 మంది చిన్నారులచే అక్షర శ్రీకారం చేయించారు.

●**కల్హేర్:** మండల కేంద్రమైన కల్హేర్‌తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం సరస్వతీ మాత పుట్టిన రోజైన వసంత పంచమిని ఘనంగా నిర్వహించారు. కల్హేర్‌లోని శ్రీసాయి విద్యాలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

●**శివ్వంపేట:** వసంత పంచమి సందర్భంగా బుధవారం చాకరిమెట్లలో సరస్వతీ అమ్మవారికి పూజారి ప్రభురాజశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి పిల్లలకు సాముహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

●**వెల్దుర్తి:** వసంత పంచమిని పురస్కరించుకుని బుధవారం మండలంలోని పలు ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. వెల్దుర్తి ప్రాథమిక పాఠశాల ఆవరణంలోని సరస్వతీ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

●**మనోహరాబాద్:** మండలంలోని దండుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హేమలత, టీచర్లు పాల్గొన్నారు.

●**నారాయణఖేడ్:** వసంత పంచమిని పురస్కరించుకుని నారాయణఖేడ్ పట్టణంలోని లలితాంబిక దేవి ఉపాసకుడు శ్రీపంతులు బుధవారం అమ్మవారిని సరస్వతీ రూపంలో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలచే సామూహిక కుంకుమార్చనలు, నిర్వహించడమే కాకుండా హారతి, అలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు నోట్ పుస్తకాల పంపిణీ, మహాప్రసాద వితరణ చేశారు.

●**పెద్దశంకరంపేట:** పెద్దశంకరంపేటలోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో చిన్నారులకు సామూహి అక్షరాభ్యాసం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్, ఎంపీటీసీ వీణాసుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ పూజలు

కంది, ఫిబ్రవరి 14: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కందిలోని సరస్వతీ ఆలయంలో బుధవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఆయన తన కుమారుడు గౌతమ్, కుమార్తె శౌర్యశ్రీకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మహేందర్‌రెడ్డి, కార్యదర్శి విద్యాధర్‌గౌడ్, బిల్ కలెక్టర్లు మల్లేశం, కోకల వీర్రాజు పాల్గొన్నారు.

హల్దీవాగులో మహిళ ఆత్మహత్య


సంతోష మృతదేహం

తూప్రాన్, ఫిబ్రవరి 14: హల్దీవాగులో పడి ఓ మహిళ బుధవారం ఆత్మహత్య చేసుకున్నది. తూప్రాన్ ఎస్‌ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంట మండలం మక్కరాజ్‌పేట్‌కు చెందిన బాల్‌శెట్టి సంతోష(48) భర్త, ఓ కుమారుడు చనిపోవడంతో పాటు మరో కొడుకు చెప్పిన పనులు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది. ఈనెల 12న మధ్యాహ్నం ఇంట్లోంచి బయటకు వెళ్లి అదృశ్యమైంది. కాగా కొడుకు వేణుమాధవ్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా బుధవారం తూప్రాన్ పట్టణ పరిధిలోని హల్దీవాగులో మహిళ మృతదేహం కనిపించడంతో పరిశీలించి మక్కరాజ్‌పేట్‌కు చెందిన సంతోషగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివానందం వివరించారు.

అడవి పంది దాడిలో వ్యక్తి మృతి


శంకరయ్య (ఫైల్)

చిలప్‌చెడ్, ఫిబ్రవరి 14: అడవి పంది దాడిలో వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకున్నది. మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన పన్యాల శంకరయ్య(59) గ్రామ శివారులోని మంజీరా నది సమీపంలో గల పొలంలో పని చేస్తున్నాడు. కాగా పొదల నుంచి అడవి పంది అకస్మాత్తుగా వచ్చి శంకరయ్యపై విచక్షణా రహితంగా దాడిచేసింది. పందిని వెళ్లగొట్టేందుకు స్థానికులు ఎంత ప్రయత్నించినా వదలలేదు. తీవ్రగాయాలైన శంకరయ్యను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో పీఏసీఎస్ ఉద్యోగి..


మల్లేశగౌడ్ (ఫైల్)

నర్సాపూర్, ఫిబ్రవరి 14: అనుమానాస్పద స్థితిలో పీఏసీఎస్ ఉద్యోగి మృతిచెందాడు. ఎస్‌ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ పీఏసీఎస్‌లో పి.మల్లేశ్‌గౌడ్(52) అసిస్టెంటుగా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి ఓ విందులో పాల్గొని అతిగా మద్య సేవించి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అక్కడ పరిశీలించిన వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. తన భర్త మృతిపై అనుమానం ఉన్నదని, విచారణ చేయాలని భార్య మహేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సమాచారం

పుల్కల్ ఎస్‌ఐగా శ్రీకాంత్

పుల్‌కల్: పుల్కల్ ఎస్‌ఐగా కె.శ్రీకాంత్ నియమితులయ్యారు. జహీరాబాద్ పట్టణ ఎస్‌ఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన పాటిల్ క్రాంతికుమార్ జిల్లా పోలీసు కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు. గత డిసెంబరు 31న ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన పాటిల్ క్రాంతికుమార్ నెలన్నర మాత్రమే పనిచేయడం గమనార్హం. కాగా ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను వెండికోలు మాజీ సర్పంచ్ భోజన్న గారి శ్రీనివాస్‌గౌడ్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు నాగయ్య, కుమార్, ప్రేమానందం, ఎవాన్ తదితరులు ఘనంగా సన్మానించారు.

జడ్పీ సీఈవోకు సన్మానం

సంగారెడ్డి రూరల్: సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ముఖ్య కార్యనిర్వాహక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జానకీరెడ్డిని పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహులు, రాహుల్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగుల లసమస్యలు పరిష్కరించాలని కోరారు.

'రోడ్డు నిబంధనలు పాటించాలి'

పెద్దశంకరంపేట: రోడ్డు నిబంధనలు పాటించాలని పెద్దశంకరంపేట ఎస్‌ఐ శంకర్, పెద్దశంకరంపేట ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్‌రెడ్డి, నేషనల్ హైవే ప్రాజెక్టు ఇంజనీర్ రెహమాన్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండలంలోని కోళపల్లి పాత టోల్‌ప్లాజా వద్ద క్యూబ్ హైవేస్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

రేగోడులో ఉచిత వైద్య శిబిరం

రేగోడు: మండల కోఆప్షన్ సభ్యుడు చోటుమియా ఆధ్వర్యంలో రేగోడు బసవేశ్వర చౌక్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నారాయణఖేడ్ ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చెందిన వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు.

స్ఫూర్తి ప్రదాత సేవాలాల్ మహరాజ్: ఎమ్మెల్యే


ఎమ్మెల్యే సంజీవరెడ్డిని సన్మానిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 14: స్ఫూర్తి ప్రదాత సేవాలాల్ మహరాజ్ అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సంత్‌సేవాలాల్ మహరాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని బుధవారం నారాయణఖేడ్‌లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తహసీల్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్ మహరాజ్ ఆశయాలను సాధించే దిశగా కృషి చేస్తున్నదన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి, కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్ పాల్గొని మాట్లాడారు. సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని, గిరిజనులంతా సంఘటితంగా ఉండాలన్నారు. కాగా సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్‌లో బంజారాలు మంగల్‌పేట భవానీ మాత ఆలయం, సేవాలాల్ చౌక్ మీదుగా ప్రధాన వీధుల గుండా తహసీల్ మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్, కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్, దేవిదాస్ మహరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌చౌహాన్, సంఘాల నాయకులు రాజునాయక్, రవీందర్‌నాయక్, కిషన్‌నాయక్, గోవింద్‌నాయక్, మాజీ ఎంపీపీ జీవ్లనాయక్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విన్నర్, రన్నర్‌లకు బుధవారం బహుమతులు అందజేశారు.

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

కంది/పుల్కల్/గుమ్మడిదల/కోహీర్/చేగుంట/జహీరాబాద్/రాయికోడ్/నర్సాపూర్/కొండాపూర్, ఫిబ్రవరి 14: కంది ఎంపీడీవోగా పి.శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాస్ కౌడిపల్లి నుంచి బదిలీపై కందికి రాగా, కందిలో ఎంపీడీవోగా మూడేళ్ల నుంచి పని చేస్తున్న విశ్వప్రసాద్ వికారాబాద్‌కు బదీలీపై వెళ్లారు. పుల్కల్ ఎంపీడీవోగా సీహెచ్.ఆనంద మేరి నియమితులయ్యారు. మెదక్ జిల్లా నార్సింగి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆమె బదిలీపై పుల్కల్‌కు నియామకమయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌పీ.జయలక్ష్మి నల్లగొండకు బదిలీ అయ్యారు. గుమ్మడిదల ఎంపీడీవోగా డి.ఉమాదేవి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో ఏ చంద్రశేఖర్ నల్గొండ జిల్లాకు బదిలీ కాగా రామాయంపేట నుంచి ఉమాదేవి బదిలీపై గుమ్మడిదలకు వచ్చారు. కోహీర్ ఎంపీడీవోగా ఎస్.భారతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కోహీర్ ఎంపీడీవోగా పనిచేసిన సుజాతనాయక్ బదిలీపై రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలానికి వెళ్లారు. మెదక్ జిల్లా శివ్వంపేట్ ఎంపీడీవోగా పనిచేసిన భారతి బదిలీపై కోహీర్‌కు వచ్చారు. చేగుంట ఎంపీడీవోగా చిన్నారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఎంపీపీ మాసుల శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. జహీరాబాద్ ఎంపీడీవోగా మహేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలను చేపట్టారు. నల్గొండ జిల్లా తిప్పర్తి ఎంపీడీవోగా పనిచేసిన మహేందర్‌రెడ్డి జహీరాబాద్‌కు బదిలీపై వచ్చారు. జహీరాబాద్ ఎంపీడీవోగా పనిచేసిన సుమతి రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. రాయికోడ్ ఎంపీడీవోగా మోహినోద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వెంకటేశం రెండురోజుల క్రితం బదిలీ అయ్యారు. నర్సాపూర్ ఎంపీడీవోగా మధులత బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ నుంచి మధులత బదిలీపై వచ్చారు. ఆమెకు మండల పరిషత్ ఉద్యోగులు స్వాగతం పలికారు. కొండాపూర్ ఎంపీడీవోగా జ్యోతిలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కొండాపూర్ ఎంపీడీవోగా పనిచేస్తున్న మధులతను మెదక్ జిల్లా నర్సాపూర్‌కు బదిలీ కాగా.. సూర్యాపేట జిల్లా మిర్యాలగూడ నుంచి జ్యోతిలక్ష్మి బదిలీపై వచ్చారు.

పట్టణ సుందరీకరణకు 'ఐ లవ్ మెదక్' ప్రాజెక్ట్

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ వెల్లడి


ఐ లవ్ మెదక్ ప్రాజెక్ట్ బ్రోచర్‌ను చూపుతున్న ఎమ్మెల్యే రోహిత్

మెదక్, ఫిబ్రవరి 14: మెదక్ పట్టణ సుందరీకరణ కోసం 'ఐ లవ్ మెదక్' ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మున్సిపల్ కమిషనర్ జానకీ రాంసాగర్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా పట్టణ ఆధునీకరణ కోసం కృషి చేస్తానని హామీఇచ్చానని, ఆ మేరకు మిగతా పట్టణాలకు తీసిపోకుండా అందంగా తీర్చిదిద్దడానికి ఐ లవ్ మెదక్ ప్రాజెక్ట్‌ను అమలుచేస్తున్నట్లు వివరించారు. పట్టణంలోని ధ్యాన్‌చంద్ చౌరస్తా, రాందాస్ చౌరస్తా, అంబేడ్కర్ సర్కిళ్లను సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. వెల్‌కం బోర్డు, నర్సాపూర్ ఎక్స్‌రోడ్లలో సెల్ఫ్ పాయింట్లను ఏర్పాటుచేసేలా ప్రాజెక్ట్ రూపొందించినట్లు, ఇందుకోసం ఇంజనీయర్ల బృందం అధ్యయనం చేసి ప్రత్యేకంగా రూపకల్పన చేసిందన్నారు. మెదక్ పట్టణంలో చిల్డ్రన్స్ పార్కును త్వరలోనే అందుబాటులోకి రానున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ముస్లపురం రాజలింగం, న్యాయవాది జీవన్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి నుంచి వెంచర్‌కు రహదారి

- ఫిర్యాదుతో అడ్డంగా కందకం

జిన్నారం, ఫిబ్రవరి 14: జిన్నారంలో ప్రభుత్వ భూమి నుంచి ప్రైవేట్ వెంచర్ కోసం మట్టి రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకుని, విలువైన స్థలాన్ని రక్షించాలని ఎంపీటీసీ లావణ్యానరేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిన్నారం శివారు 1002 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి నుంచి ఊట్ల పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన వెంచర్ కోసం మట్టిరోడ్డును వాడుతున్నారని ఎంపీటీసీ, బీజేపీ జిల్లా కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, నాయకులు నరేష్, మహేందర్, బుక్క శ్రీనివాస్, రవి, అశోక్ రోడ్డుపై కందకం తవ్వించారు. ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ భూమి నుంచి వెంచర్‌కు రహదారిని చూపుతూ ప్లాట్ల అమ్మకాలు జరుపుతున్నారని, ఈ వ్యవహారంలో కొందరు అధికారులు, నాయకుల ప్రమేయం ఉన్నదని ఆరోపించారు. వెంటనే విలువైన ప్రభుత్వ భూమిని రక్షించాలని పంచాయతీ సెక్రటరీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని, వారు స్పందించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

ఘనంగా స్వయం పాలనా దినోత్సవం

వట్‌పల్లి, ఫిబ్రవరి 14: మండల పరిధిలోని మర్వేల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం స్వయం పాలనా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా నాగర్పిత, ఎమ్మెల్యేగా సంగమేశ్వర్, ప్రధానోపాధ్యాయుడిగా శ్రీధర్, ఉపాధ్యాయులుగా శృతి, మహేశ్వరి, రాకేష్‌రెడ్డి, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

మంబాపూర్‌లో వ్యక్తి అదృశ్యం


రవి(ఫైల్)

గుమ్మడిదల, ఫిబ్రవరి 14: లారీ డ్రైవింగ్‌కు వెళ్తున్నాని చెప్పిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన పల్లపు రవి ఈనెల 11న ఉదయం లారీ డ్రైవింగ్‌కు వెళ్తున్నాని చెప్పి వెళ్లి ఇప్పటికీ తిరిగి రాలేదు. రవికి ఫోన్‌చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. ఆందోళన చెందిన కుటుంబీకులు చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతని తండ్రి పల్లపు లక్ష్మయ్య గుమ్మడిదల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

వైకుంఠపురంలో వైభవంగా కల్యాణోత్సవం

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 14: సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురం ఆలయ 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సూర్యప్రభవాహన సేవ, గరుడవాహన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఘనంగా వీరభద్రస్వామి ఆలయ ఉత్సవాలు

కల్హేర్/సిర్గాపూర్, ఫిబ్రవరి 14: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ప్రఖ్యాత వీరభద్రస్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం అగ్నిగుండం నిర్వహించారు. ఈ అగ్నిగుండ పైనుంచి భక్తులు నడిచి తమ మొక్కులు తీర్చుకున్నారు. దీనిని వీక్షించేందుకు చాలామంది భక్తులు హాజరయ్యారు. ఆలయ ధర్మకర్తలు కల్యాణ్‌రావ్‌పాటిల్, మనీష్‌పాటిల్, నగూరే గ్రామ వంశస్థులు, నిర్వాహకులు బస్వయ్యస్వామి, నాగయ్యస్వామి, విజయ్‌కుమార్ పాటిల్, మల్లన్నపటేల్ పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

తూప్రాన్, ఫిబ్రవరి 14: తూప్రాన్‌లోని పురాతన శివాలయంలో బజారు వంశస్తుల ఆధ్వర్యంలో అభిషేకాలు, శివపార్వతుల కల్యాణోత్సం నిర్వహించారు. కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పట్వారి లక్ష్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులు సరస్వతి పూజలు నిర్వహించారు. తూప్రాన్ పట్టణంలో 7వ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ ఇందిరా సరస్వతి పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్‌కు ప్రవీణ్‌కుమార్ రాజీనామా

చేగుంట, ఫిబ్రవరి 14: చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌కు రాజీనా చేశారు. బుధవారం మండల కేంద్రమైన చేగుంటలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల తన రాజీనామాను ప్రకటించారు. దుబ్బాక ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రచారంలో పాల్గొనకున్నా అహర్నిశలు కష్టపడి గెలిపించామని, కానీ ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దుబ్బాకలో విజయోత్సవ సభ, తాజాగా నల్లగొండ సభకు సైతం తమకు కనీసం సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభాకర్‌రెడ్డి వైఖరికి నిరసనగా పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఆయనతో పాటు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, వడియారం మాజీ ఉపసర్పంచ్ విఠల్‌రెడ్డి రాజీనామా చేశారు.

'సంకల్పం ఉంటే సక్సెస్ అవుతాం'

జహీరాబాద్, ఫిబ్రవరి 14: సంకల్ప బలం ఉంటేనే సక్సెస్ వైపు అడుగులేస్తామని టీబీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాంరాథోడ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రతిభను చాటిన జహీరాబాద్ ప్రాంతానికి చెందిన 13 మంది అభ్యర్థులకు టీబీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని బంజారా భవన్‌లో సన్మానించారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నరేష్

రామాయంపేట: బీసీ సంక్షేమ సంఘం రామాయంపేట పట్టణ అధ్యక్షుడిగా రెడ్డమైన నరేష్ నియమితులయ్యారు. డి.ధర్మారం అధ్యక్షుడిగా పిట్ల శ్రీశైలం ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం ప్రకటించారు.

చౌటకూర్ కుడిచెరువు రోడ్డుకు రూ.30 లక్షలు

- పనులు ప్రారంభించిన తహసీల్దార్ ఈశ్వరీరాణి


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న తహసీల్దార్ ఈశ్వరీరాణి

పుల్‌కల్, ఫిబ్రవరి 14: మండల కేంద్రమైన చౌటకూర్ నుంచి గ్రామ శివారులో గల నాయిని చెరువు వరకు రోడ్డు నిర్మాణ పనులను బుధవారం తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి ఈశ్వరీరాణి ప్రారంభించారు. నాయిని చెరువు కట్ట వరకు రోడ్డును ఏర్పాటు చేయాలంటూ వైద్య ఆరోగ్య శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహను గ్రామస్థులు కోరారు. దీంతో స్పందించిన మంత్రి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద రూ.30 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో దాదాపు కిలో మీటరు దూరం వరకు ఫార్మేషన్ రోడ్డుతో పాటుగా కంకర పనులు చేపట్టనున్నారు. అడిగిన వెంటనే రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకు మంత్రి దామోదరకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నత్తి దశరత్, గ్రామ అధ్యక్షుడు వర్కల రమేశ్, నాయకులు మల్లారెడ్డి, వెండికోలు రాములు, కలాలి రామాగౌడ్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

'కులాంతర వివాహాలు చేసుకునే దంపతులను ఆదుకోవాలి'

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 14 : కులాంతర వివాహాలు చేసుకునే దంపతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కుల వివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం కోరారు. సంగారెడ్డిలో కులాంతర వివాహం చేసుకున్న దంపతులను బుధవారం అభినందించి మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ భారతదేశంలో ఉన్నదని అన్నారు. దేశంలో కుల నిర్మూలన జరగాలని జ్యోతిరావు పూలే, అంబేడ్కర్, కమ్యూనిస్టులు తమ ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, నాయకులు ప్రవీణ్, దాసు పాల్గొన్నారు.

'గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి'

వెల్దుర్తి, ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరి అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని సొసైటి కార్యాలయం వద్ద గ్రామీణ భరత్‌బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు.

మోదీ నిరంకుశ పాలనను ప్రతిఘటిద్దాం: వక్తలు


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న యాదవరెడ్డి

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 14: మోదీ నిరంకుశ పాలనను కలిసికట్టుగా ప్రతిఘటిద్దామని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి, దళిత సంఘాల నాయకులు అనంతయ్య, నాగయ్య, లక్ష్మయ్య, దుర్గాప్రసాద్, నర్సింలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ఒంటెద్దు పోకడలు పోతూ పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కొత్త చట్టాలను తీసుకొచ్చిందన్నారు. 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌లో అన్నిరంగాల వారు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికుల నడ్డి విరిచిన కేంద్రం

బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో ఎంవీఐ యాక్ట్ మార్చి రవాణా రంగ కార్మికుల నడ్డి విరిచిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.సాయిలు విమర్శించారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఫారుక్, వెంకటేష్, మొయినద్దీన్, శ్రీనివాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

●**సంగారెడ్డి అర్బన్:** ప్రభుత్వ ఆస్పత్రి కార్మికులకు పెరిగిన వేతనాలు అమలు చేయాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

●**జహీరాబాద్:** భవన నిర్మాణ రంగ కార్మికులకు జహీరాబాద్ పట్టణంలో ప్రత్యేకంగా అడ్డాను కేటాయించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మైపాల్ పేర్కొన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలో భవన నిర్మాణరంగం కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భవనన నిర్మాణ రంగం కార్మికులను ఆదుకోవడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందన్నారు. 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.